విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 07 మే 2025

# అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకులలకు విస్తరిస్తాం

- సర్వజనాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం
- ఆర్ఓ ప్లాంట్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి
- సప్తగిరి క్యాంపర్ సేవా కార్యక్రమాలను అభినందించిన ఎమ్మెల్యే
- స్వచ్ఛంద సంస్థల సహకారం చాలా అవసరమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

అనంతపురం సర్వజనాసుపత్రిని 1200 పడకల ఆసుపత్రిగా త్వరలో విస్తరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని జేఎన్టీయూ రోడ్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సప్తగిరి క్యాంపర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్లతో పాటు వైద్యాధికారులు, సప్తగిరి క్యాంపర్ ప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సప్తగిరి క్యాంపర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఇప్పటికే సర్వజనాసుపత్రితో పాటు సిడి హాస్పిటల్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో 25 లక్షలతో ఆర్.ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వీల్ చైర్లు, ఫ్యాన్లు, కూలర్లు తదితర వాటిని అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వాటిని కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు అనంతపురం సర్వజనాసుపత్రిలో అవసరమైన భవనాల నిర్మాణానికి 38 కోట్ల తో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా వైద్య ఆరోగ్యశాఖ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. అనంతరం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానించారు.

## ఆర్ డి టి సంస్థ కు నిధుల రెన్యువల్ పై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి..



కళ్యాణదుర్గం, మే 6 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశాదీపంగా సేవలందిస్తున్న ఆర్ డి టి సంస్థకు నిధులు విడుదల పునరుద్ధీకరణ కు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి సరైంది కాదని మాజీ ఎంపీ కళ్యాణదుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య ఖండించారు మంగళవారం కళ్యాణదుర్గంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఈ సందర్భంగా మాట్లాడారు కరువు కాటకాలతో నిత్యం తల్లడిల్లుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత 50 సంవత్సరాలుగా నిరుపేద వర్గాలకు విశేష సేవ కార్యక్రమాలు చేస్తూ పేదల పాలిట ఒక వరంగా ఉండి వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఆర్డిటి సంస్థకు నిధులు విడుదలలో రెన్యువల్ చేయకపోవడం బాధాకరమని కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పోకడను అవలంబించడం ఏమిటని విచారం వ్యక్తం చేశారు ఆర్ డి టి సంస్థ ఇటువంటి సంక్షోభ పరిస్థితులలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం పాలక పెద్దలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నరేంద్ర మోడీని ఎందుకు నిలదీయలేక ప్రశ్నించకపోవడం సమస్య పరిష్కార మార్గం చూపకపోవడం కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్యను నరేంద్ర మోడీ దృష్టికి తీసుకోకపోవడంపై తలారి రంగయ్య ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇటువంటి సంక్లిష్ట సమయంలో ప్రజలంతా ఏకమై ఆర్డిటి సంస్థకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఆర్ డి టి సంస్థకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మద్దతుగానే ఉంటుందని గుర్తు చేశారు వెంటనే సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ను పునర్ధించకపోతే గ్రామస్థాయి నుండి ఢిల్లీ వరకు పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా తలారి రంగయ్య ఘాటుగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఉమామహేశ్వర్ నాయుడు సీనియర్ నాయకులు బోయ తిప్పేస్వామి ముల్కనూర్ తిమ్మరాయుడు ఆయా మండలాల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు ఎంఎస్ హనుమంతరాయుడు గోల్లసూరి నాయకులు బొట్టు వానపల్లి ఆంజనేయులు రామిరెడ్డి ఎర్రంపల్లి కృష్ణమూర్తి షేక్షావలి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత
## నగర మేయర్ మహమ్మద్ వసీం





అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

నగరంలో అన్ని మతాల స్మశానవాటికలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగరంలోని స్మశానవాటికకు రూ.67 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,కమిషనర్ బాలస్వామి ,ముత్తువల్లీ షకీల్ షఫీ లతో కలసి మేయర్ మహమ్మద్ వసీం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ స్మశానవాటికల సమస్యలపై స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని,అన్ని స్మశానవాటికల శుభ్రతతో పాటు 15 లక్షలతో లైట్లు ఏర్పాటు చేశామన్నారు.నవోదయ కాలనీ స్మశానవాటికలో రూ.43 లక్షలతో అంతర్గత రహదారుల నిర్మాణం,హెచ్ ఎల్ సి కెనాల్ స్మశానవాటికకు రూ.43 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణపు పనులు చేపట్టడం జరుగుతోందన్నారు.నగరంలో అన్ని మతాల స్మశానవాటికల అభివృద్ధికి తమ పాలక వర్గం అధిక ప్రాధాన్యత ఇస్తోందనన్నారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రతి యేటా స్మశానవాటికలను శుభ్రం చేయిస్తున్నామన్నారు.స్మశానవాటికలో అంతర్గత రహదారుల నిర్మాణానికి కూడా చర్యలు చేపట్టామని తెలిపారు. హిందూ ముస్లీమ్ క్రిస్టియన్ల పండుగలకు స్మశాన వాటికల్లో శుభ్రత, లైటింగ్, తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ఇషాక్,కమల్ భూషణ్,కో అప్షన్ సభ్యులు శంశుద్దీన్,మాజీ వక్స్ బోర్డ్ చైర్మెన్ కాకజ్ ఘర్ రిజ్వాన్ ,వైసీపీ నాయకులు మహబూబ్ బాషా,దాదా ఖలందర్,గుల్జార్ పేట ఖాజా,ఖాదర్,హుస్సేన్ పీరా,రవీంద్రారెడ్డి, అసిఫ్,రఫీ,చాంద్ బాషా,రియాజ్,కాకర్ల శీనాతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

## కార్డు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు మట్టి పరీక్ష

కూడేరు, మే 6 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని ముద్దలాపురం గ్రామంలో మంగళవారం రోజున డిజిటల్ గ్రీన్ మరియు కార్డు స్వచ్ఛంద సంస్థ అద్వర్యం లో కూడేరు

మండలం ముద్దలాపురం గ్రామం నందు స్వశక్తి రైతు సంఘం లోని రైతులకు మట్టి పరీక్షలు పైన అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. మరియు రైతులు తెచ్చిన మట్టి నమూ నాలను పరీక్షించి డిజిటల్ గ్రీన్ స్వచ్ఛంద సంస్థ వారు వెంటనే రైతులకు భూసార పరీక్ష ఫలితాల సర్టిఫికేట్ ను అందించడం జరిగింది . డిజిటల్ గ్రీన్ వారు వారం చార్ట్ అనే ఆప్ ని మొబైల్ ఫోన్లలో అందరు రైతులు డౌన్లోడ్ చేసుకుంటే అవ-సరం వున్నప్పుడు పంటల చీడ పీడల సమస్యలు కానీ, మార్కెటింగ్ సమస్యలు గురించి కానీ రైతుల కు చక్కని అవగాహన కలుగుతుందని డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి యశోద వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతులకి మట్టి పరీక్షల వల్ల ఏటువంటి లాభాలు కలుగుతాయి , మట్టి పరీక్షల ఆధారంగానే రైతులకు తమ నేలల పీహెచ్ లభ్య కర్భన శాతం,నత్రజని, భాస్వరం మరియు పొటాషియం మొదలగు పోషకాలు ఖచ్చితంగా ఎంత మోతాదుల్లో వేసుకోవాలి, పెట్టుబడి ఎంతమేర ఆదా చేసుకోవాలి, మొదలగు విషయాలను వివరించడం జరిగింది.అలాగే ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముద్దలా పురం గ్రామం లో రైతసేవా కేంద్రం ద్వారా 55 మట్టి నమునాలను సే కరించడానికి పై అధికారుల నుండి అనుమతులు



వచ్చాయని రైతులకి తెలియచేసారు.

కార్డు సంస్థ , సీఈవో నిర్మల రైతులకు అందుబాటు లోనే మట్టి పరీక్ష చేసే పరికరాలు రైతు సంఘం యొద్ద వుంటాయని సంఘంలోని రైతులే కాకుండ ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి యశోద మరియు సంఘము అధ్యక్షుడు బొజ్జన్న, కార్యదర్శి హంపమ్మ, సంఘ సభ్యులు, సిబ్బంది బాస్కర్, రామాంజి అశోక్, శేషాద్రి, డేటా ఆపరేటర్స్ సీఈవో అమర్నాథ్ రెడ్డి రైతులు పాల్గొనడం జరిగినది.

## సీఎం పర్యటన తర్వాత తాడిపత్రికి కేతిరెడ్డి పెద్దారెడ్డి
## - వైసీపీ నేతలకు స్పష్టం చేసిన ఎస్పీ జగదీష్

అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లా పర్యటన ముగిశాక తాడిపత్రికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెళ్లనున్నారు. ఈ విషయాన్ని ఎస్పీ జగదీష్ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిలకు తెలియజేశారు. గత సార్వత్రిక ఎన్నికల తర్వాత చెలరేగిన ఘర్షణల నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లకుండా నిలువరించారు. దీంతో పెద్దారెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో తాడిపత్రికి వెళ్లడానికి లైన్‌క్లియర్ అయ్యింది. ఐదు వాహనాలకు మించకుండా పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు అనుమతిస్తూ ఈ మేరకు సెక్యూరిటీ ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్పీ జగదీష్‌ను కలిసేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు ప్రయత్నించారు. అయితే ఉరవకొండ నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలనకు ఎస్పీ జగదీష్ వెళ్లడంతో వీలుకాలేదు. దీంతో మంగళవారం తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఎస్పీ కార్యాలయానికి వెళ్లి కోర్టు ఉత్తర్వు కాపీలను అడిషనల్ ఎస్పీకి అందజేశారు. ఇదే సమయంలో



ఎస్పీ జగదీష్‌తో వారు మాట్లాడగా సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లే ఏర్పాట్లు చేస్తామని ఆయన చెప్పారు. అడిషనల్ ఎస్పీని కలిసిన తర్వాత అనంత, పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. హైకోర్టు ఉత్తర్వులు అందజేసేందుకు తాము వచ్చినట్లు చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల ఎస్పీని కలవలేకపోయామని, అయితే ముఖ్యమంత్రి పర్యటన ముగిశాక తగిన ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ జగదీష్ చెప్పినట్లు వారు తెలియజేశారు. కోర్టు ఉత్తర్వులను అనుసరించి సెక్యూరిటీ ఇచ్చి పెద్దారెడ్డిని తాడిపత్రికి పంపాల్సిన బాధ్యత ఎస్పీపై ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు

## నీటిని వృధా చేయకండి

యాడికి, మే 6 (అనంత ప్రభ)

ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని రాయలచెరువు పంచాయతీ అధికారి సాయి అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం యాడికి మండలం రాయలచెరువు పంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ నందు ఉన్న వాటర్ సర్వీసింగ్ సెంటర్ యాజమాన్యంతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి ఉండకుండా చేపట్టే చర్యల్లో భాగంగా వాటర్ సర్వీసింగ్ యాజమాన్యం వారు నీటిని వృధా చేయకుండా కనీస అవగాహనతో షాపులు నిర్వహించుకోవాలని తెలియజేస్తూ గ్రామ ప్రజలందరూ కూడా నీటిని వృధా చేయకుండా బాధ్యతగా వాడుకోవాలని, నీరు



ప్రపంచంలోని అత్యంత విలువైన వనరులలో ఒకటి అని, అందరము కలిసి నీటిని వృధా చేయకుండా సంరక్షించుకుంటే మన తరం మరియు భవిష్యత్ తరాలు నీటి కొరతతో బాధపడకుండా ఉంటారని తెలిపారు

## మంత్రి పయ్యావులకు సచివాలయ ఉద్యోగుల వినతి

అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్యదర్శుల సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రాన్ని అందజేసి, మాట్లాడారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేసే ఇతర విభాగాల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వం తమ విషయంలో మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డు వెల్ఫేర్ సెక్రటరీలకు కూడా పదోన్నతి కల్పించి, న్యాయం చేయాలని కోరారు. ఈ అంశంపై మంత్రి పయ్యావుల సానుకూలంగా స్పందిస్తూ.. ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి న్యాయం



జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్రరావు, జిల్లా కోశాధికారి మహేశ్ ఉన్నారు.

## ఆర్టిఐ యాక్ట్ అవగాహన శిక్షణ తరగతులకు హాజరైన జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్



తాడిపత్రి, మే 6 (అనంత ప్రభ)

అనంతపురం స్థానిక హౌసింగ్ బోర్డులోని విద్యుత్ కళాక్షేత్రం నందు సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.హొన్నూరప్ప గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్టిఐ యాక్ట్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం నూతన కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది. అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన మరియు నూతన కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు ఇవ్వడం ఏ హొన్నూరప్ప అభినందనలు తెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు

## ఇడగుట్టు ఆంజనేయులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



పుట్టపర్తి, మే 6 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి బాబా గారి. ఆశీస్సులతో కొండకమర్ల గ్రామంలో మెడికల్ క్యాంపులో సాయిరాం భక్తుడు ఇడగుట్టు ఆంజనేయులు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ కు. తదితర జబ్బులతో వచ్చినటువంటి. వృద్ధులకు, పెషంట్లుకు తదితరులకు 500 మందికి భోజనాలు స్వయంగ వడ్డించిడమైనది. బాబా ఫోటోకు పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి. అన్న ప్రసాదములు భక్తులకు వడ్డించినారు. ఇందులో పాల్గొన్న వారు. ఈడ గుట్టు ఆంజనేయులు, మా నాన్నగారైన గంగులప్ప, మల్లెల ఆంజనేయులు, ఈశ్వరమ్మ, ఆశమ్మ, రామకృష్ణ,వెంకటేష్,ఎస్ సోము. తదితరులు భక్తా దులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ ,మడకశిర సర్కిల్ పరిధిలో విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు ..



పుట్టపర్తి, మే 6 (అనంత ప్రభ)

ధర్మవరం, పెనుగొండ డి.ఎస్.పి హేమంత్ కుమార్, నరసింగప్ప గారి పర్యవేక్షణలో , ముదిగుబ్బ సర్కిల్ , మడకశిర సర్కిల్ పరిధిలోని తాడిమర్రి మండలం ,దాడి తోట , మడకశిర మండలంలోని ఆమీదాల గొంది గ్రామలలో సిఐ లు శ్యామ రావు నాగేష్బాబు ,రాజ్ కుమార్ , ఎస్సై లు పోలీసులు , సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అక్రమ మద్యం విక్రయించే వారి నివాసాలతో పాటు అనుమానిత వ్యక్తుల ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ , శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.

గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని పోలీస్ అధికారులు సూచించారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



వజ్రకరూరు, మే 6 (అనంత ప్రభ)

సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం వజ్రకరూరు మండలం ఛాయాపురం వద్ద ఏర్పాట్లను ఎస్పీ పి. జగదీష్‌తో కలిసి జేసీ పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో అధికారులతో సమావేశం నిర్వహించారు. హంద్రీ%-%నీవా ప్రధాన కాలువ బ్రిడ్జి వద్ద, హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను పక్కాగా చేపట్టాలన్నారు. అప్రమత్తంగా ఉంటూ కేటాయించిన విధులను చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీఓలు కేశవనాయుడు, శ్రీనివాసులు, డీపీఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రా రెడ్డి, పీఆర్ ఎస్‌ఈ జహీర్‌అస్లాం పాల్గొన్నారు.




## అనంతలో ఆర్.డి సేవలు మరువలేనివి ఆర్డీటిని రక్షిద్దాం.. మాజీ ఎమ్మెల్యే వై. విశ్వ




కూడేరు, మే 6 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజలకు ఆర్డీటీ అనేక సేవలు అందిస్తోందని, అలాంటి సంస్థకు నేడు కుల, మత, రాజకీయాలకు అతీతంగా అండగా నిలుద్దామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలో భాగంగా ఆర్డీటీకి విదేశీ విరాళాలు అందని పరిస్థితి నెలకొంది. దీంతో ఆర్డీటీ తన సేవలను కొనసాగించలేని పరిస్థితికి చేరుకుంది. దింతో వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉరవకొండలోని తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో మంగళవారం రాజకీయ, ప్రజా, విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో వైస్సార్సీపీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ పాటు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఆర్డీటీ కుల, మతాలకు అతీతంగా సేవలు అందిస్తోందన్నారు. కరోనా సమయంలోనూ ఆర్డీటీ వైద్య సేవలు అందించి.. అనేకమంది ప్రాణాలను కాపాడిందన్నారు. ఆ సంస్థను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. బీజేపీ చర్యల కారణంగా ఆర్డీటీ సంస్థకు నిధులు ఆగిపోయాయని దింతో ఆ సంస్థ ప్రజలకు చేస్తున్న సేవలు నిలిచిపోయాయని చెప్పారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చంద్రబాబు వెంటనే ప్రధానిపై వత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం కలిసికట్టుగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## అక్కమ్మ గార్ల పరుష సందర్భంగా ఆర్డిటి సంఘం బడి వార్షికోత్సవాలు

- ఘనంగా అక్కమ్మ గార్ల దేవత పరుష నిర్వహణ
- పరుష సందర్భంగా ఎస్సీ కాలనీ లో వైభవంగా సంస్కృతి కార్యక్రమాలు
- కలనృత్యాలతో అలరించిన చిన్నారులు
- విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధికి ఘన సన్మానం





కూడేరు, మే 6 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కరుట్లపల్లి గ్రామం నందు మంగళవారం రోజున శ్రీ అక్కమ్మ గార్ల దేవత పరుష ను ఘనంగా నిర్వహించారు. అక్కమ్మ గార్ల దేవత పరుషను పురస్కరించుకొని ఎస్సీ కాలనీ నందు ఆర్టిడి సంగంబడి వార్షికోత్సవాలలో మహిళలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ భాగంగా ఆర్డిటిలో చదువును అభ్యసించిన, అభ్యాసిస్తున్నా చిన్నారులు సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన జనాలను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సంగం బడి వార్షికోత్సవానికి కార్యక్రమానికి విచ్చేసిన విహెచ్పిఎస్ రాష్ట్ర అధికారి ప్రతినిధి పెద్దన్న చిన్నారులను ప్రదర్శనను చూసి ఎంతగానో అభినందించారు. చిన్నారులు సాంస్కృతుక కార్యక్రమాలను ప్రదర్శించడం చూస్తా ఉంటే చాలా సంతోషంగా ఉందని ఇదంతా కూడా ఆర్టీడీ సహకారంతోనే సాధ్యమైందని అన్నారు. ఈ సంఘం బడి వార్షికోత్సవానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు. అనంతరం ఇంటర్నేషనల్ యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందిన విహెచ్పిఎస్ పెద్దన్న ప్రజల ప్రశంసలను పొందారు. వికలాంగుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి వికలాంగులకు అండగా నిలబడేటటువంటి విహెచ్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దలకు శాలవల కప్పి ఘనంగా సన్మానించారు.

## ముస్లిమ్స్ స్మశాన వాటికలో ప్రహరీ గోడ మరియు విద్యుదీకరణ పనులకు శంకుస్థాపన



అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

అనంతపురం పట్టణ ముస్లిమ్స్ స్మశాన వాటికలో 87 లక్షల రూపాయల మునిసిపల్ నిధులతో ప్రహరీ గోడ మరియు విద్యుదీకరణ పనులకు అనంతపురం శాసనసభ్యులు శ్రీ దగ్గుపాటి ప్రసాద్ గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీ వసీం గారు మున్సిపల్ కమిషనర్ గారు ఎస్సీ గారు మున్సిపల్ ఇంజనీర్ గారు మరియు అనేకమంది కార్పొరేటర్లు మత పెద్దలు మసీదు ముతవల్లీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వక్ఫ్ చట్ట సవరణ అనుగుణంగా స్మశానవాటికలు వక్ఫ్ బై యూజర్ స్థలాలను ప్రభుత్వము స్వాధీన పరుచుకుంటుందని అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న తరుణంలో భారతదేశంలోనే మొట్టమొదటిగా స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణము విద్యుతీకరణ వంటి పనులు చేపట్టడం భారతదేశంలోనే ఇది మొట్టమొదటి కార్యక్రమమని మత పెద్దలు మసీదు ముతువల్లీలు ఎమ్మెల్యేను , రాష్ట్ర ప్రభుత్వానికి కొనియాడారు. అనంతపురం పట్టణ జామియా మసీద్ ముతవల్లి రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కే.ఎం షకీల్ షఫీ గారి కృషితో ఈ పనులు చేపట్టడం ప్రజలకు తెలిసిందే.

## సజావుగా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు



పుట్టపర్తి, మే 6 (అనంత ప్రభ)

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని డిఆర్ఓ విజయ సారధి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఇఓ , సయ్యద్ మౌలా, డి.ఎస్.పి, విజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మే నెల 12వ తేదీ నుండి జరగబోవు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులు సక్రంగా నిర్వర్తించాలని తెలిపారు

జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీ సయ్యద్ మౌలా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉదయం 36 సెంటర్ ల యందు, మధ్యాహ్నం 22 సెంటర్ల యందు పరీక్షలు జరుగును. 20 పోలీస్ స్టేషన్ల యందు ప్రశ్నాపత్రాల నిలువ చేయబడుతున్నాయి. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ లు, సిటింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ మెంబర్లుగా శ్రీ రామరాజు, శ్రీ చెన్నకేశవ ప్రసాద్ మరియు శ్రీనివాసులు గారునియమించబడ్డారు. డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జిగా శ్రీ వెంకటేశ్వర ప్రసాద్ గారు నియమించబడ్డారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు త్రాగునీటి, ఫస్ట్ %ఖుఱం% సెంటర్, పరీక్షల సమయంలో ఎ విద్యార్థి కూడా సెల్ ఫోన్లు తీసుకొని రాకూడదు, పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి జిరాక్స్ షాపులు అనుమతించబడవు, పటిష్టమైన బందోబస్తు ద్వారా పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ ఉండే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్, లేబర్ అధికారి సూర్యనారాయణ, విద్యాశాఖ అధికారి లింగన్న, పోస్టల్ శాఖ అధికారి విజయ్, రవాణాశాఖ అధికారి హీనయతుల్లా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆషాడే కార్యక్రమం




కూడేరు, మే 6 (అనంత ప్రభ)

కూడేరుమండల కేంద్రంలోని హెల్త్ సెంటర్ నందు మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో ఆశా డే ఆశ వర్కర్ల సమస్యల పైన మెడికల్ ఆఫీసర్ మెమొరాండం ఇవ్వబడినది.

ఆశలను కార్మికులగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశలుగా మార్పు చేయాలని ఒప్పంద జి ఓ లు విడుదల చేయాలని నియమకాలు ప్రభుత్వమే చేపట్టాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ల సాధనకై కేంద్ర ప్రభుత్వ కార్మిక సంఘం పిలుపుమేరకే 20న జరుగుతున్న దేశవ్యాప్తంగా సమ్మెలో ఆశా వర్కర్ల అందరూ పాల్గొంటారని తెలియజేయుట గురించి ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగమణి , కోశాధికారి భారతి,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఆశ వర్కర్లు మీనాక్షి ఆదిలక్ష్మి భారతి తదితరులు పాల్గొన్నారు.

## అక్కమ్మ గార్ల దేవత (పరుష ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



కూడేరు, మే 6 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలో కరుట్లపల్లి గ్రామంలో అక్కమ్మ గార్ల (పరుష)ఉత్సవాలలో మంగళవారం రోజున అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కుటుంబ సభ్యులతో అమ్మవారి పరుష ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి వెండి ఆభరణాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సర్వారోగ్యాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్య అధికారిని గా డాక్టర్ ఉషారాణి



కూడేరు, మే 6 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్య అధికారినిగా డాక్టర్ ఉషారాణి మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. నూతన వైద్యాధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు పి.హెచ్.సి సిబ్బంది పూల గుచ్చాన్ని అందించి సాదర స్వాగతం పలికారు.

## ఆర్డీటీ పరిరక్షణకు ప్రజా ఉద్యమం




అనంతపురం, మే 6 (అనంత ప్రభ)

ఆర్డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ) రెన్యూవల్ మరింత ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమాన్ని చవి చూడాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి హెచ్చరించారు. ఓ పార్టీకి ప్రతినిధిగా ఈ మాట తాను చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా ఆర్డీటీ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసి చెబుతున్నానని అన్నారు. ఆర్డీటీని కాపాడాల్సిన బాధ్యత సీఎం చంద్రబాబుపై ఉందన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలనే డిమాండ్‌తో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అధ్యక్షతన రిలే దీక్షలు మొదలయ్యాయి. కార్యక్రమానికి అనంత వెంకట్రామిరెడ్డి సంఘీభావం ప్రకటించి, మాట్లాడారు. ఆర్డీటీ కేవలం స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో ఓ భాగం.. వారి భావోద్వేగాలకు ప్రతిరూపమని అన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా ఎంత మంది జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యువల్ చేయకపోవడంతో సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ఇదే అంశంపై ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి లేఖలు రాశానని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా ఆర్డీటీ అంశాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళితే 'మీరే కేంద్రం వద్దకెళ్లి మాట్లాడండి' అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆర్డీటీని కాపాడాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు. ఆర్డీటీ సేవలు ఆగితే ప్రజలే తీవ్రంగా నష్టపోతారనే విషయాన్ని అందరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గేయానంద్, మచ్చారామలింగారెడ్డి, రవిచంద్ర, వివిధ కుల, ప్రజాసంఘాల నాయకులు చామలూరు రాజగోపాల్, కోట్ల గంగాధర్, కేవీరాజు, రామన్న, సుగమంచి శ్రీనివాసులు, బాలపెద్దన్న, టీపీరామన్న, ఐఎంఎం బాషా, జన్నే ఆనంద్, టీవీరెడ్డి, హరినాథరెడ్డి, వంశీకృష్ణ, రాచేపల్లి రామాంజినేయులు, కృష్ణారెడ్డి, సాకే గోవర్ధన్, రామకృష్ణ, రాకెట్ల సూర్యనారాయణ, వరికూటి కాటమయ్య, వెంకటాపురం మారుతి, తదితరులు పాల్గొన్నారు.







## లేత కొబ్బరితో.. మతిపోగొట్టే అందం మీ సొంతం..!



వేసవికాలంలో బెస్ట్ రిఫ్రెష్‌మెంట్ డ్రింక్ కొబ్బరి నీళ్లు. కొబ్బరి నీళ్లు తాగిన తర్వాత.. లోపల ఉండే లేత కొబ్బరి గుంజు చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. లేత కొబ్బరిలోని పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. లేత కొబ్బరి ఆరోగ్యానికే కాదు, సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. దీనిలోని పోషకాలు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. లేక కొబ్బరిని మీ బ్యూటీ కేర్‌లో ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

చర్మానికి తేమనందిస్తుంది..

లేత కొబ్బరి చర్మానికి అద్భుతమైన మాయిశ్చరైజర్. దీనిలో ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మంలోని తేమను లాక్ చేయడానికి సహాయపడతాయి. లేత కొబ్బరి చర్మాన్ని మృదువుగా, హైడ్రేట్‌గా ఉంచుతుంది.

యాంటీ ఏజింగ్ గుణాలు..

లేత కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. ముఖంపై ముడతలు, గీతలను తొలగించి.. యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

చర్మాన్ని శాంతపరుస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మంపై చికాకుగా ఉంటే.. దాన్ని శాంతపరుస్తుంది. మొటిమలు, దద్దుర్లు, మంటను తగ్గిస్తుంది. మొటిమల వల్ల కలిగే నొప్పి, చికాకును తగ్గిస్తుంది.

చర్మ సమస్యలకు చెక్..

లేత కొబ్బరిలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్ వల్ల కలిగే చర్మ సమస్యలను చికిత్స చేయడంలో సహాయపడతాయి. . ఇది చర్మంపై హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తుంది.

జుట్టు ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది..

లేత కొబ్బరిలో విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. హెయిర్ ఫోలికల్స్‌కు పోషణనిస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

పట్టులాంటి జుట్టు..

లేత కొబ్బరిలోని పోషకాలు జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తాయి. ఇది జుట్టు చిట్లడాన్ని, డ్రై హెయిర్‌ను నివారిస్తుంది.

చుండ్రును నియంత్రిస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి ఫంగస్ కారణంగా ఎదురయ్యే చుండ్రు సమస్యను నియంత్రిస్తుంది.

## కొవ్వుని కరిగించే కాఫీలు- ఓసారి ట్రై చేసి



ఈ వేసవిలో చల్లగా ఉండే పానీయాల వెంట పడుతూ ఉంటారు. రుచికరమైన కోల్డ్ కాఫీ సీమ చేస్తూ పని చేసుకుంటుంటే అద్భుతంగా ఉంటుంది. కానీ కోల్డ్ కాఫీ రుచి మాత్రమే కాదు బరువుని కూడా ఇస్తుంది. ఎందుకంటే ఇది కేలరీలు అధికం. బరువు తగ్గాలి, చల్లగా ఉండాలంటే ఈ వెరైటీ కాఫీలు ట్రై చేసి చూడండి. సంథింగ్ స్పెషల్ కావాలనుకునే వారికి ఈ కాఫీలు ఉత్తమ ఎంపిక. ఇవి తాగారంటే బరువు పెరుగుతారనే ఆలోచన భయం ఉండదు. పైగా చల్లని పానీయాలు ఆరోగ్యాన్ని ఇస్తాయి. శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

కోల్డ్ బ్రూ

కోల్డ్ బ్రూయింగ్ అనేది కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత నీటిలో 20 గంటల కంటే ఎక్కువ సేపు ఉంచి కాఫీని తయారు చేసే పద్ధతి. ఈ బ్రూయింగ్ పద్ధతికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇంట్లో ఈ కాఫీని తయారుచేయడానికి చాలా సులభమైన పద్ధతి ఒకటుంటుంది. దీన్ని తయారు చేసుకోవడం చాలా సులభం. ఎటువంటి పరికరాలు అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా 1:12 నిష్పత్తిలో రాత్రిపూట నీటిలో కాఫీ గింజలు నానబెట్టుకోవాలి. అంటే ఒక కేజీ కాఫీ పొడి తీసుకుని అందులో 12 లీటర్ల నీటిని పోసుకోవాలి. ఇలా చేసిన దాన్ని 7-8 రోజుల పాటు రిఫ్రిజిరేటర్ లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ కాఫీ తియ్యగా ఉండాలనుకుంటే దానికి కొన్ని సిట్రిక్ రుచులు, స్వీటేనర్లు కూడా జోడించుకోవచ్చు.

దాల్చిన చెక్క కాఫీ

దాల్చిన చెక్కతో టీ చేసుకుంటే చాలా మంచిది. మధుమేహులకు ఇది చక్కని ఎంపిక. ఇప్పుడు అలాగే దాల్చిన చెక్క కాఫీ చేసుకోవచ్చు. ఒక కప్పు బ్లాక్ కాఫీలో చిటికెడు దాల్చిన చెక్క కలిపేయండి. అది మీ కొవ్వుని కాల్చేస్తుంది. జీవక్రియ రేటుని పెంచుతుంది. దాల్చిన చెక్కలోని కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్ల కలయిక బరువు తగ్గింపు ప్రక్రియని వేగవంతం చేయడంతో సహాయపడుతుంది.

ఐస్డ్ ఆమెరికానో

ఇంట్లో సింపుల్ గా చేసుకోగలిగే అద్భుతమైన కాఫీల్లో ఇది ఒకటి. ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని అందులో ఐస్, కొంచెం నీళ్ళు కలపాలి. అందులో ఎస్ప్రెస్సో డబుల్ షాట్ వేసుకోవాలి. ఇందులో తక్కువ కొవ్వు ఉన్న బాదం పాలు, స్వీటేనర్ ను జోడించుకుని తాగొచ్చు.

నిమ్మకాయ కాఫీ

ఒక కప్పు కాఫీలో నిమ్మరసం, దాల్చిన చెక్క వేసుకుంటే నిమ్మకాయ కాఫీ రెడీ అయిపోతుంది. ఇది కొవ్వుని కాల్చే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఈ పానీయం జీవక్రియ రేటుని పెంచుతుంది. శరీరం నుంచి విష వ్యర్థాలని బయటకి పంపద్యంలో సహాయపడుతుంది.

పాలు ఆధారిత ఐస్డ్ లాట్

ఐస్డ్ లాట్ అనేది వేసవిలో సరేరాన్ని చల్లబరిచే ఎస్ప్రెస్సో పానీయం. తక్కువ కొవ్వు పాలు, ఎస్ప్రెస్సో కలిపో తయారు చేస్తారు. 45 ఎంఎల్ ఎస్ప్రెస్సో, 150 ఎంఎల్ తక్కువ కొవ్వు పాలు, 70 గ్రాముల ఐస్ క్యూబ్స్ ఇందులో వేసుకోవాలి. గ్లాసులో ఐస్ ముక్కలు వేసుకుని దాని మీద చల్లటి పాలు పోసుకోవాలి. డబుల్ షాట్ ఎస్ప్రెస్సో ని కొద్ది కొద్దిగా వేసుకుని బాగా కలుపుకోవాలి. అంతే ఎంతో టేస్టీ ఐస్డ్ లాట్ కాఫీ రెడీ అయిపోతుంది. ఇందులో కాస్త స్టెవియా జోడించుకోవచ్చు. ఇందులో మంచి ట్విస్ట్ కోసం వెనీలా, కారామెల్, హాజెల్ నట వంటి రుచులు కూడా జోడించుకోవచ్చు.

## ఒత్తిడి తగ్గించుకోవాలా? మాగిన అరటిపండు తినేయండి - ఇంకా లాభాలెన్నో!



ఎల్లో కలర్ లో నిగనిగలాడుతూ ఉంటేనే కొంతమంది అరటి పండ్లు తింటారు. వాటి మీద ఏ కొంచెం మచ్చ కనిపించినా, పండిపోయినా తినకుండా పక్కన పడేస్తారు. మాగిన అరటి పండు తినాలంటే చాలా మందికి అసలు నచ్చదు. వాసన, రంగు చాలా వేరుగా ఉంటుంది. కానీ మాగిన అరటి పండు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉన్నాయి. బాగా పండిన అరటి పండులో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బాగా పండిన అరటిపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుంచి బయటపడేందుకు ఇవి సహాయపడతాయి.

కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తుంది

జీర్ణం సులభం

మాగిన అరటి పండులో ఉండే స్టార్చ్ ఫ్రీ షుగర్ గా మార్చబడుతుంది. దీని వల్ల సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవాళ్ళు పండిన అరటిపండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

గుండెకి మేలు

అతిగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి తింటే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

గుండె మంట తగ్గిస్తుంది

ఇవి తింటే గుండెల్లో మంట సమస్యను అధిగమించవచ్చు. నిజానికి ఇవి యాంటాసిడ్ గా పని చేస్తాయి. ఇందులో ఉండే గుణాలు పొట్ట లోపలి పొరను హానికరమైన యాసిడ్స్ నుంచి రక్షిస్తాయి. ఇవి తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

క్యాన్సర్ ని నివారిస్తుంది

బాగా పండిన అరటి పండ్ల తొక్కపై ప్రత్యేక రకమైన పదార్థం ఏర్పడుతుంది. దీన్ని ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అంటారు. ఇది క్యాన్సర్, ఇతర అసాధారణ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.

కండరాల నొప్పి తగ్గిస్తుంది

కండరాల నొప్పితో బాధపడుతుంటే మీకు పండిన అరటిపండు చక్కగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది కండరాల నొప్పి, తిమ్మిరి నుంచి ఉపశమనం పొందటంలో సహాయపడుతుంది.

ఎన్ని తినాలి?

అరటిపండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. వీటిని అతిగా తింటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి. నిద్ర ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్ ఉన్న వాళ్ళు రోజుకి ఒకటికి మించి తింటే ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందుకే రోజుకి రెండుకు మించి అరటిపండ్లు తినకుండా ఉండటమే మంచిది. ఇది తిన్న తర్వాత గోరు వెచ్చని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటివి రాకుండా ఉంటుంది.

## అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం



ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్ధరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

తగినంత నిద్రలేకపోవడం

ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం

బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన్ ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.

AP 4PG 07 05 2025 wednesday qxp_Layout 1 07-05-2025 05:48 AM Page 4



# ఒళ్లంతా గులాబీలతో కవర్ చేస్తూ.. కిల్లింగ్ లుక్స్‌లో మిల్కీబ్యూటీ!





ఈ జనరేషన్‌లో 20 ఏళ్లకు పైగా ఓ హీరోయిన్ కెరీర్ కొనసాగించడమంటే అది అసాధ్యమనే చెప్పాలి. రెండు దశాబ్ధాల పాటు ఇండస్ట్రీలో ఉండటమే కాదు.. ఇప్పటికీ స్టార్‌గా కొనసాగడం కొందరికే చెల్లింది . వారిలో నయనతార, అనుష్క, త్రిష, కాజల్ అగర్వాల్ వంటి కొందరికీ సాధ్యమైంది. ఈ కోవలోకే వస్తారు మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా. 15 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికీ స్టార్ డమ్‌ను నిలబెట్టుకుని అగ్రనటిగా కొనసాగుతున్నారు.

2005లో హిందీలో చాంద్ సా రోషన్ చెహ్రా సినిమాతో వెండితెరపై అడుగుపెట్టిన తమన్నా.. అదే ఏడాది తెలుగులో శ్రీ సినిమా ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. తెలుగుతో పాటు కోలీవుడ్‌లోనూ అడుగుపెట్టి అక్కడా స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. 20 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, మరాఠీ భాషల్లో నటించారు తమన్నా భాటియా. ఈ ఏడాది ఇప్పటికే ఓదెల 2, రైడ్ చిత్రాలతో అలరించిన మిల్కీ బ్యూటీ ప్రస్తుతం రేంజర్, నో ఎంట్రీ 2, ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రోహిత్ శెట్టి చిత్రాల్లో నటిస్తున్నారు. ఇవన్నీ కూడా హిందీ సినిమాలు కాగా.. ఆమె సౌత్‌ను పక్కనపెట్టేసి పూర్తిగా బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్లుగా కనిపిస్తోంది.

ఐటెం సాంగ్స్‌కు కేరాఫ్‌గా హిందీలో హీరోయిన్ అయినా, గెస్ట్ రోల్ అయినా , ఐటెం సాంగ్ అయినా వెంటనే ఓకే చెప్పేస్తున్నారు. గతేడాది స్త్రీ 2లో తమన్నా చేసిన ఐటెం సాంగ్ యూత్‌ను ఊపేయగా తాజాగా రైడ్‌లో ఆమె చేసిన నషా సాంగ్ కూడా మంచి ఆదరణ దక్కించుకుంటోంది. గత పాటలతో పోలిస్తే రైడ్ 2లో తమన్నా అందాలు, స్టెప్స్, లుక్స్ ఉండటంతో కుర్రాళ్లను ఊపేస్తోంది. దీంతో ఐటెం సాంగ్స్‌కు తమన్నా కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు. ఐదు నిమిషాల సాంగ్ కోసం తమన్నా కూడా భారీ మొత్తంలో రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు.

విజయ్- తమన్నాల బ్రేకప్

ఈ ఏడాది తమన్నా భాటియా పెళ్లి పీటలెక్కుతారని అంతా అనుకున్నారు. కానీ అనూహ్యంగా ప్రియుడితో విడిపోయి షాకిచ్చింది మిల్కీ బ్యూటీ. గత కొద్దిరోజులుగా భారతీయ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది తమన్నా - విజయ్ వర్మ బ్రేకప్. గత కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట బ్రేకప్ చెప్పుకోవడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరి మధ్య మనస్పర్ధలకు, దూరానికి దారి తీసిన కారణాలు ఇంత వరకు తెలియరాలేదు. కానీ ఎవరికి నచ్చిన విధంగా వారు కథలు అల్లేస్తున్నారు. కళ్యాణ్‌రామ్ మూవీకి లాభమెంత? నష్టమెంత? హాట్ హాట్ ఫోటో షూట్‌లతో తమన్నా వైరల్ పెళ్లి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అవ్వాలని తమన్నా నిర్ణయించుకోగా.. విజయ్ మాత్రం కెరీర్‌పై ఫోకస్ చేయాలని డిసైడ్ అవ్వడమే వీరి బ్రేకప్‌కు కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రియుడితో విడిపోయిన తర్వాత ఆ బాధ నుంచి త్వరగానే కోలుకున్న తమన్నా తిరిగి తన సినిమాలు, షూటింగ్స్ ఇతర కార్యక్రమాలపై ఫోకస్ పెట్టారు. వరుసపెట్టి ప్రాజెక్ట్‌లకు సైన్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే తమన్నా భాటియా ఎప్పటికప్పుడు ఫోటోలు, వీడియోలు, ఇతర వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ ఉంటారు. ఇక హాట్ హాట్ ఫోటో షూట్‌లతో ఆమె కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తారు. తాజాగా గులాబీల ప్రింటింగ్‌తో ఉన్న మోడ్రన్ ఔట్‌ఫిట్ ధరించిన తమన్నా .. కిల్లింగ్ లుక్స్‌తో చంపేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలను తమన్నా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# రెట్రో మూవీ రివ్యూ అండ్ రేటింగ్


స్మగ్లింగ్ కార్యకలాపాలు నిర్వహించే పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ తిలక్ (జోజు జార్జ్) దత్త పుత్రుడు పారివేల్ కన్నన్ (సూర్య). తండ్రి కోసం క్రిమినల్ వ్యవహారాల్లో భాగమౌతాడు. కానీ రుక్మిణి (పూజా హెగ్డే)తో ప్రేమలో పడిన తర్వాత మాఫియా, స్మగ్లింగ్ యాక్టివిటీస్ వదిలేయాలని నిర్ణయించుకొంటాడు. కానీ పెంపుడు తండ్రి తిలక్ కావాల్సిన గోల్డ్ ఫిష్ సమాచారం పారివేల్ వద్ద ఉంటుంది. ఈ క్రమంలో అరెస్ట్ అయిన పారివేల్ జైలు నుంచి తప్పించుకొంటాడు. తనపై కోపంతో వదలేసి వెళ్లిన రుక్మిణి ఆచూకీ కోసం వెతుకులాట మొదలుపెడుతాడు.

పారివేల్‌ను తిలక్ ఎందుకు దత్తత తీసుకొన్నాడు? క్రిమినల్ వ్యవహారాలను వదిలేయాలని అనుకొన్న తర్వాత ఎదురైన పరిస్థితులేమిటి? పెంపుడు తండ్రి తిలక్ కోరుకొంటున్న గోల్డ్ ఫిష్ ఏంటి? గోల్డ్ ఫిష్ వివరాలు పారివేల్ నుంచి సేకరించడానికి మాఫియా వర్గాలు ఎలాంటి ప్రయత్నాలు చేశాయి? రుక్మిణి ఆచూకీ దొరికిందా? మైఖేల్ (విధు) టార్గెట్ ఏంటి? అండమాన్‌లో బానిసలుగా మారిన ప్రజల ముఖాల్లో చిరు నవ్వులు చిందించాలని పారివేల్ అనుకొన్న లక్ష్యాన్ని సాధించాడా? అనే ప్రశ్నలకు సమాధానమే రెట్రో సినిమా కథ. రెట్రో స్క్రిప్ట్ విషయానికి వస్తే.. మూడు నాలుగు లేయర్లుగా మంచి పాయింట్స్ స్టోరీలో కనిపిస్తాయి. కానీ వాటిని అన్నింటిని దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కిచిడి చేయడంతో గందరగోళమే క్రియేట్ అయింది. రకరకాల అంశాలు సరిగా లేకపోవడంతో కథ ఎటుపోతుంది? పాత్రలు ఎందుకు అలా బిహేవ్ చేస్తున్నాయి? వారి మధ్య పోరాటానికి టార్గెట్ ఏమిటనే క్లారిటీ లేకపోవడంతో ప్రేక్షకుడికి ఏం చూస్తున్నామో అర్ధం కాని పరిస్థితి. క్లైమాక్స్‌లో కథ సారాంశాన్ని చెప్పిన తీరు ఒక్కటే కొంత క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేసింది.

థ, కథనాలతో ప్రేక్షకుడిని మెప్పించడంలో దర్శకుడిగా కార్తీక్ సుబ్బరాజ్ ఫెయిల్ అయినప్పటికీ.. సూర్య తన స్క్రీన్ ప్రజెన్స్‌తో సినిమాను నిలబెట్టే ప్రయత్నం చేశాడు. పారివేల్ పాత్రలో ఉండే డిఫరెంట్ వేరియేన్స్‌ను చక్కగా చూపించాడు. గ్యాంగ్‌స్టర్‌గా, భార్య ప్రేమ కోసం తపించే భర్తగా ఆకట్టుకొనే విధంగా పెర్ఫార్మ్ చేశాడు. ఇక పూజా హెగ్డే విషయానికి వస్తే.. రోల్ లెంగ్త్ ఎక్కువగా ఉన్నా కానీ.. సినిమాలో ఇంపాక్ట్ ఉండదు. నటించడానికి స్కోప్ లేని డీ గ్లామరైజ్డ్ క్యారెక్టర్‌లో కనిపించింది. ఒక్క పాటలో తప్ప ఏ సీన్‌లో కూడా ఎట్రాక్టివ్‌గా అనిపించదు. జోజు జార్జ్, విధు, ప్రకాశ్ రాజ్ పర్వాలేదనిపిస్తారు.

కథలో విషయం లేనప్పుడు, పస లేనప్పుడు సాంకేతిక విభాగాల పనితీరు కూడా డీలా పడుతాయనే విషయాన్ని రెట్రో మరోసారి స్పష్టం చేసింది. బేసిగ్గా కథలో వేగం, ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ లేకపోవడం వల్ల మ్యూజిక్, సినిమాటోగ్రఫి, ప్రొడక్షన్ వాల్యూస్ కూడా ఎలివేట్ కాకుండా పోయాయి. సంతోష్ నారాయణ్ తన వంతుగా బీజీఎంతో న్యాయం చేసే ప్రయత్నం చేశాడు. శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రఫి బాగుంది. అండమాన్ ప్రాంతాల్లో సీనిక్ బ్యూటీని చక్కగా కెమెరాల బంధించాడు. జ్యోతిక, సూర్య అనుసరించిన నిర్మాణ విలువలు హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. రెట్రో గురించి ఓవరాల్‌గా చెప్పాలంటే.. కథ, కథనాలు, పాత్రల డిజైన్ పరంగా కార్తీక్ సుబ్బరాజు పూర్తిగా విఫలమయ్యాడు. సూర్య, పూజా హెగ్డే, జోజు, ప్రకాశ్ రాజ్, నాజర్ లాంటి ఆరిస్టులను సరిగా వాడుకోలేదనే విషయం స్పష్టంగా కనిపిస్తుంది. క్రైమ్, లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ ఉన్నా గ్యాంగ్‌స్టర్ డ్రామా. సూర్య, పూజా హెగ్డే అభిమానులకు ఈ సినిమా నచ్చే అవకాశం ఉంది. ఎక్కువ అంచనాలు పెట్టుకొని వెళ్తే కొంత నిరాశ చెందవచ్చు. కాబట్టి సూర్య పెర్ఫార్మెన్స్‌ను ఎక్స్‌పీరియెన్స్ చేయాలనే మూడ్‌లో వెళ్లండి.. కాస్త రిలీఫ్ ఉంటుందేమో






PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com